# సామాన్యుల కలలను సాకారం చేస్తూ...

# సుస్థిర ప్రగతికి సహకరిస్తూ...





రాష్ట్రంలోని ప్రతి గడపకు సంక్షేమం చేరువయ్యేలా, ప్రతి ఒక్కరూ అభివృద్ధిని సాధించేలా రూపుదిద్దుకున్న ప్రభుత్వ వినూత్న పథకాలు, గత ఆరేళ్ళుగా నిరాటంకంగా కొనసాగుతున్నాయి. ఒకవైపు పేదలకు ఆహార, ఆరోగ్య, ఆవాసాలను అందిస్తూనే మరోవైపు విద్యావ్యాప్తికి, ఉపాధికి, ఉత్పాదకతకూ తోడ్పడుతూ రాష్ట్ర ఆర్థిక, సామాజిక అభివృద్ధికి దోహదం చేస్తున్నాయి. పథకాలకు ఖర్చుచేసే ప్రతి పైసాను ప్రజలకు చేర్చేందుకు, పథకాలను పారదర్శకంగా అమలు చేసేందుకు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి అవసరమైన చర్యలను చేపట్టారు. 24,845 గ్రామ/వార్డు సభలలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి పింఛన్లు, పావలావడ్డీ, ఇందిరమ్మ ఇళ్ళు, ఉపాధిహామీ, అభయహస్తం, ఆరోగ్యశ్రీ, రెండురూపాయల బియ్యం వంటి పథకాలను ప్రజలకు మరింత చేరువ చేశారు. 21 లక్షల కుటుంబాలకు అదనంగా పథకాల లబ్ధిని చేకూర్చారు.

## సమగ్రాభివృద్ధిని సాధిస్తూ రాష్ట్రంలో విజయవంతంగా కొనసాగుతున్న ప్రభుత్వ పథకాలు



### వై.ఎస్.ఆర్. అభయహస్తం

- 60 ఏళ్ళు నిండిన స్వయం సహాయక బృందాల మహిళలకు సామాజిక భద్రత
- ప్రతి నెలా రూ.500 నుండి 2,260/-ల వరకు పింఛను
- ప్రస్తుతం 3.80 లక్షల మంది స్వయం సహాయక బృందాల మహిళలకు నెలకు రూ.500/-ల పింఛను
- ఇప్పటివరకు పథకంలో 43.13 లక్షల మంది మహిళలకు సభ్యత్వం. రచ్చబండ ద్వారా ఎస్సీ,ఎస్టీలకు చెందిన 2.97 లక్షల ఎస్.హెచ్.జి. మహిళలకు కొత్తగా సభ్యత్వం

### జలయజ్ఞం

- రాష్ట్రవ్యాప్తంగా కోటి తొమ్మిది లక్షల ఎకరాల నూతన ఆయకట్టును సాధించడం లక్ష్యం
- చేపట్టిన 86 ప్రాజెక్టులలో 12 ప్రాజెక్టులు పూర్తి, 21 ప్రాజెక్టులు పాక్షికంగా పూర్తి
- ఇప్పటివరకు 22.74 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు సాధన
- 2011-12 బడ్జెట్‌లో జలయజ్ఞానికి రూ.15,010 కోట్ల కేటాయింపు







### పావలావడ్డీ

- రాష్ట్రంలోని ప్రతి మహిళనూ లక్షాధికారిని చేయడం లక్ష్యం
- రాష్ట్ర వ్యాప్తంగా 9.86 లక్షల స్వయం సహాయక మహిళా సంఘాలు. ఇప్పటివరకు రూ. 30,559 కోట్ల రుణాల పంపిణీ. రూ.843 కోట్ల పావలావడ్డీ రాయితీ
- రచ్చబండ కార్యక్రమం ద్వారా అదనంగా 5.9 లక్షల ఎస్.హెచ్.జి.లకు రూ. 368 కోట్ల రుణాల పంపిణీ
- 2011-12 బడ్జెట్‌లో డ్వాక్రా రుణాల సబ్సిడీకి రూ.400 కోట్ల కేటాయింపు

### ఇందిరమ్మ ఇళ్ళు

- రాష్ట్రవ్యాప్తంగా 86.75 లక్షల పక్కా ఇళ్ళ నిర్మాణంతో పేదలకు నిలువనీడ కల్పించడం లక్ష్యం
- ఇప్పటివరకు రూ.14,787 కోట్లతో దాదాపు 52 లక్షల ఇళ్ళ నిర్మాణం పూర్తి. నిర్మాణంలో మరో 13 లక్షల ఇళ్ళు
- గృహనిర్మాణ పథకాలలో ఆంధ్రప్రదేశ్‌కు దేశంలో ప్రథమ స్థానం
- రచ్చబండ ద్వారా అదనంగా 2.89 లక్షల ఇళ్ళ మంజూరు